ప్రతిపక్షం
www.prathipaksham.in

శనివారం 01.11.2025 | Published from: Hyderabad | సంపుటి: 18 సంచిక: 221 పేజీలు:10+4 వెల రూ. 5/-

@prathipaksham | prathipaksham tv telugu



జూబ్లీహిల్స్ తీర్పుతో కాంగ్రెస్‌కి బుద్ధి చెప్పాలి

'అజారుద్దీన్' అనే నేను..

మంత్రిగా మాజీ కెప్టెన్ ప్రమాణం



- ప్రమాణం చేయించిన గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ
- రాజ్ భవన్ దర్బార్ హాలులో ఘనంగా వేడుక
- హాజరైన సీఎం రేవంత్ రెడ్డి, కేబినెట్ మంత్రులు
- అజార్ కు ఇంకా శాఖలు కేటాయించని సీఎం
- హోమ్, క్రీడలు, మైనారిటీ సంక్షేమం ఇచ్చే చాన్స్
- ఏ శాఖ ఇచ్చినా సరే, బాధ్యతతో నిర్వహిస్తా
- నా మంత్రి పదవికీ, ఉప ఎన్నికకూ సంబంధం లేదు
- కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి వ్యాఖ్యలను పట్టించుకోను
- నేనేమిటో దేశ ప్రజలందరికీ బాగా తెలుసు
- ప్రమాణం అనంతరం మీడియాతో అజారుద్దీన్

ప్రతిపక్షం స్టేట్ బ్యూరో

హైదరాబాద్, అక్టోబర్ 31: టీమిండియా మాజీ కెప్టెన్, మాజీ క్రికెటర్ మహ్మద్ అజారుద్దీన్ మంత్రిగా ప్రమాణం స్వీకారం చేశారు. ఆయనతో గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ పదవీ ప్రమాణం చేయించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యమంత్రితో పాటు పలువురు మంత్రులు, పీసీసీ చీఫ్ మహేశ్ గౌడ్, ఇతర కాంగ్రెస్ సీనియర్ నేతలు హాజరయ్యారు. ప్రమాణ స్వీకారం చేసిన తర్వాత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి అజారుద్దీన్ కృతజ్ఞతలు తెలియజేశారు. సహచర మంత్రులు, నాయకులు అజార్ కు అభినందనలు తెలిపారు. అజారుద్దీన్ రాకతో తెలంగాణ కేబినెట్‌లో మంత్రుల సంఖ్య 15కు చేరింది. ఆయనకు ఏ శాఖలు కేటాయిస్తారనే చర్చ నడుస్తోంది. ప్రస్తుతానికి చాలా శాఖలు ముఖ్యమంత్రి వద్దే ఉన్నాయి. మైనార్టీ సంక్షేమం, విద్యా, హోమ్ శాఖ అన్నీ కూడా రేవంత్ తన వద్దే ఉంచుకున్నారు. ఇందులో ఏ శాఖను ఆయనకు ఇస్తారనే ఆసక్తి నెలకొంది. అయితే మైనార్టీ సంక్షేమ శాఖ క్రీడా శాఖ లేదా హోమ్ శాఖ ఇస్తారనే ప్రచారం నడుస్తోంది. అజారుద్దీన్ 1963 ఫిబ్రవరి 8న హైదరాబాద్‌లో జన్మించారు. అబిడ్స్‌లోని ఆల్ సెయింట్స్ హైస్కూల్‌లో పాఠశాల విద్య, నిజాం కాలేజీలో బీకాం పూర్తి చేశారు. 1984లో అంతర్జాతీయ క్రికెట్‌లోకి అడుగు పెట్టారు. ఐదేండ్లకే

..:: మిగతా 2లో



వర్షం నీరు వెళ్లే నాలాలు కబ్జాకు గురికావడంతోనే వరద నీటి సమస్య తలెత్తుతున్నదని, ఇక నాలాల కబ్జాలను తొలగించాల్సిందేనని, ఎంతటివారైనా ఉపేక్షించవద్దని సీఎం రేవంత్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. ఇటీవల కురిసిన భారీ వానలకు వరంగల్ పట్టణంలోని పలు కాలనీలు నీట మునిగాయి. సమ్మయ్యనగర్ లో వరదలతో దెబ్బతిన్న ఇండ్లు, దెబ్బతిన్న రోడ్లను పరిశీలించి, బాధితులకు సీఎం ధైర్యం చెప్పారు. అనంతరం కాపువాడ, పోతన నగర్ లో వరద ప్రభావిత ప్రాంతాలను పరిశీలించి అధికారులకు తగు ఆదేశాలను జారీ చేశారు. సీఎం వెంట మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, పొన్నం ప్రభాకర్, కొండా సురేఖ, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఇతర నాయకులు పాల్గొన్నారు.

నష్టం అంచనాలు సిద్ధం చేయండి

అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించండి

బాధితులందరికీ తగిన న్యాయం జరగాలి

- ప్రాణనష్టం జరిగితే రూ. ఐదు లక్షల పరిహారం
- నీట మునిగిన ఇండ్లకు రూ.15 వేలు చెల్లింపు
- పంట నష్టపోయిన వారికి ఎకరాకు రూ.10 వేలు
- సహాయక చర్యలను మరింత ముమ్మరం చేయాలి
- నాలాల మీద కబ్జాలు ఉంటే వెంటనే తొలగించండి
- పది మంది కోసం పది వేల మందికి నష్టం కలగొద్దు
- ఇందుకు అధికారులు కఠినంగానే వ్యవహరించాలి
- స్మార్ట్ సిటీలకు ప్రత్యేక నివేదికలను రూపొందించండి
- అధికారులకు సీఎం రేవంత్ రేవంత్ రెడ్డి ఆదేశాలు
- కరీంనగర్, వరంగల్ ఉమ్మడి జిల్లాలలో ఏరియల్ సర్వే
- సీఎం వెంట మంత్రులు పొన్నం, పొంగులేటి, సురేఖ

ప్రతిపక్షం బ్యూరో, కరీంనగర్, వరంగల్

అక్టోబర్ 31: ఉమ్మడి కరీంనగర్, వరంగల్, సిద్దిపేట జిల్లాలలో భారీ వర్షాలు, వరదలపై ఉదయం ఉన్నతస్థాయి సమీక్ష అనంతరం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హైదరాబాద్ నుంచి హెలికాప్టర్‌లో బయలుదేరి మొంథా వరద ప్రభావిత ప్రాంతాలలో ఏరియల్ సర్వే ద్వారా పరిశీలించారు. అనంతరం వరద నష్టంపై నివేదికలు తయారు చేయాలని అధికారులను ఆదేశించారు. మంత్రులు పొన్నం ప్రభాకర్, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తో కలిసి తొలుత హుస్నాబాద్ నియోజకవర్గం లోని హుస్నాబాద్, చిగురుమామిడి, సైదాపూర్ తదితర ప్రాంతాలలో వరద పరిస్థితిని పరిశీలించారు. అధికారుల నుంచి వివరాలను అడిగి తెలుసుకున్నారు. తర్వాత ఉమ్మడి వరంగల్ జిల్లాలోని వరద ప్రాంతాలు ఎల్కతుర్తి, హన్మకొండ, హసనపర్తి తదితర ప్రాంతాలను పరిశీలించారు. వరద తీవ్రత దృష్ట్యా ఆ జిల్లాలో జరిగిన నష్టం, తీసుకుంటున్న చర్యలపై మంత్రులతో సమీక్ష చేశారు. ఆయా ప్రాంతాలలో పరిస్థితి తీవ్రత, తీసుకున్న చర్యలను అడిగి తెలుసుకున్నారు. అక్కడ

..:: మిగతా 2లో



ఎకరాకు 50 వేలు పరిహారం ఇవ్వాలి

- జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత

..:: 3లో

రాష్ట్రంలో సీనియర్ ఐఏఎస్‌ల బదిలీ





- పలువురికి స్థాన చలనం, అదనపు బాధ్యతలు
- రవాణా శాఖ కమిషనర్ గా ఇలంబర్తి
- అనితా రామచంద్రన్ కు అదనంగా ఎస్టీ సంక్షేమం
- సీనియర్ అధికారి సవ్యసాచి ఘోష్ కు కీలక బాధ్యతలు

ప్రతిపక్షం స్టేట్ బ్యూరో

హైదరాబాద్, అక్టోబర్ 31: రాష్ట్ర ప్రభుత్వం శుక్రవారం నాడు పలువురు సీనియర్ ఐఏఎస్ అధికారులను బదిలీ చేసింది. పలువురికి పూర్తి స్థాయి బాధ్యతలను అప్పగించింది. ఈ మేరకు సీఎస్ రామకృష్ణారావు ఆదేశాలు జారీ చేశారు. పశు సంవర్ధక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా ఉన్న సవ్యసాచి ఘోష్‌ను ప్రత్యేక ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా ప్రభుత్వ ప్లాగ్ షిప్ వెల్ఫేర్ డెవలప్ మెంట్ స్కీం అమలు బాధ్యతలను అప్పగించారు. స్పెషల్ చీఫ్ సెక్రెటరీ వెల్ఫేర్‌పూర్తి బాధ్యతలు అప్పగించారు. మహిళా, శిశు సంక్షేమం, ఎస్సీ అభివృద్ధిశాఖ కార్యదర్శిగా ఉన్న అనితా రామచంద్రన్ కు అదనంగా ఎస్టీ సంక్షేమం కార్యదర్శిగా బాధ్యతలు అప్పగించారు. మెట్రోపాలిటన్ ఏరియా, అర్బన్ డెవలప్‌మెంట్ డిపార్టు మెంట్ కార్యదర్శిగా ఉన్న ఇలంబర్తిని రవాణా శాఖ కమిషనర్ గా నియమించారు. ఎఫ్‌ఏసీ కమిషనర్ రఘునందన్ రావును ఆ

..:: మిగతా 2లో

హత్య కేసులో ఐదుగురికి ఉరిశిక్ష

- చిత్తూరు ఏడీజీ కోర్టు సంచలన తీర్పు
- మేయర్ దంపతుల కేసులో దోషుల నిర్ధారణ
- 70 లక్షల జరిమానా చెల్లించాలని ఆదేశం
- పదేండ్ల తరువాత కొలిక్కి వచ్చిన విచారణ

ప్రతిపక్షం ప్రతినిధి, చిత్తూరు



అక్టోబర్ 31 : చిత్తూరు మేయర్ దంపతుల హత్య కేసులో కోర్టు సంచలన తీర్పు వెల్లడించింది. మేయర్ కటారి హేమలత దంపతులను హత్య చేసిన ఐదుగురికి ఉరిశిక్ష విధించింది. హత్య జరిగిన దాదాపు పదేండ్ల తర్వాత నిందితులు చంద్రశేఖర్ అలియాస్ చింటూ, ఎం.వెంకటాచలపతి, మంజునాథ్, జయప్రకాశ్, వెంకటేశ్‌లకు ఉరిశిక్షను ఖరారు చేసింది. మేయర్ కఠారి అనురాధ, మోహన్ దంపతులను నగర పాలక సంస్థ కార్యాలయం లోనే 2015 నవంబర్ 17వ తేదీన దారుణంగా హత్య చేశారు. ఈ కేసులో తొలుత 23 మందిని నిందితులుగా చేర్చారు. కాసరం రమేశ్ తనకు కేసుతో సంబంధం లేదని పిటిషన్ దాఖలు చేయగా, అతడి పేరును తప్పిస్తూ న్యాయస్థానం ఉత్తర్వులు ఇచ్చింది. ఎస్.శ్రీనివాసాచారి కేసు విచారణ సాగుతుండగానే మృతిచెందారు. దీంతో 21 మంది నిందితులుగా ఉన్నారు. వీరిలో 16 మందిపై ఉన్న కేసును కొట్టివేశారు. ఇందులో మేయర్ భర్త మోహన్ మేనల్లుడు శ్రీరామ్ చంద్రశేఖర్, గోవింద స్వామి శ్రీనివాసయ్య వెంకటాచలపతి


..:: మిగతా 2లో



ఐక్యతా విగ్రహం వద్ద మోడీ నివాళులు

గుజరాత్ రాష్ట్రంలో శుక్రవారం నాడు సర్దార్ వల్లభ్ భాయ్ పటేల్ 150వ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. కెవాడియాలోని 'ఐక్యతా విగ్రహం' వద్ద ఐప్రధాని నరేంద్ర మోడీ నివాళులర్పించారు.

9



ఢిల్లీని వణికిస్తున్న కాలుష్యం

దేశ రాజధాని ఢిల్లీలో వాయు కాలుష్యం రోజురోజుకీ క్షీణిస్తోంది. దీపావళి తర్వాత గాలి నాణ్యత ప్రమాదకరస్థాయికి చేరింది. ఎన్సీఆర్ ప్రాంతంలో ఏక్యూఐ లెవెల్స్ 400కిపైనే నమోదవుతున్నాయి.

9



ఆర్ఎస్ఎస్‌ను పూర్తిగా నిషేధించాల్సిందే

రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్(ఆర్ఎస్ఎస్)ను నిషేధించాలన్నది తన వ్యక్తిగత అభిప్రాయమని ఏఐసీసీ చీఫ్ మల్లికార్జున ఖర్గే పునరుద్ఘాటించారు. మన దేశంలో ఎక్కువగా శాంతిభద్రతల సమస్య తలెత్తడానికి ఆర్ఎస్ఎస్, బీజేపీ కారణమని ఆరోపించారు.

9



అమెరికా, చైనా కొత్త ప్రయాణం

అమెరికా, చైనా దేశాల మధ్య మామూలుగానే పచ్చగడ్డి వేస్తే భగ్గుమంటుంది. ట్రంప్ పాలనలో చైనాపై సుంకాలతో విరుచుకుపడుతున్నాడు. చైనా కూడా ఎక్కడా వెనక్కి తగ్గడం లేదు.

9